# గద్ద - పిల్లి

అనగనగా గంగా నదీ తీరంలోని ఒక ఊర్లో ఒక జువ్వి వృక్షం ఉండేది. ఆ వృక్షం మీద జరద్గవం అని ఒక ముసలి గద్ద ఉండేది. పాపం ఆ గద్ద ముసలిదయిపోవటం చేత, ఆహారం సంపాదించుకోలేకపోయేది. అందుకని ఆ చెట్టు మీదే ఉన్న మిగతా పక్షులన్ని , తాము తెచ్చుకున్న ఆహారంలో కొంచెం కొంచెం ఆ గద్దకి కూడా పెట్టేవి . అందుకు ప్రతిగా మన గద్ద గారు, ఆ పక్షుల పిల్లలకి కాపలా కాస్తూ అలా కాలం గడుపుతూ ఉండేది.

సరే ఒక రోజు దీర్ఘకర్ణుడు అని ఒక పిల్లి , చెట్టు మీద ఉన్న ఈ పక్షి పిల్లల్ని తిని పోదాము అని వచ్చింది. అప్పుడు అక్కడున్న గద్దని చూసి భయపడి " అయ్యో ఇలా వచ్చి ఇరుక్కుపోయాను ఏంటి ? ఇప్పుడు ఈ ముసలి గద్దకి ఏదో ఒకటి చెప్పి తప్పించుకోవాలి.. లేకపోతే నన్ను చంపి పారేస్తుంది" అని అతి వినయం ప్రదర్శిస్తూ " అయ్యా మీరు మంచి విద్యావంతులు అని ఇక్కడ అందరూ చెప్పుకుంటూ ఉంటూంటే మీ దర్శనం చేసుకుని, కొన్ని ధర్మాలు మీ నోటి నుంచి విని వెళ్దాము అని వచ్చాను. నేను మాంసాహారం అవీ మానేసి , గంగలో స్నానం చేస్తూ నా పాపాలు కడిగేసుకుని పుణ్యం కూడకట్టుకుంటున్నాను. అలాగే మీ ద్వారా కొన్ని ధర్మాలు విని పోదాము అని వచ్చాను" అని చెప్పింది.

మన ముసలి గద్ద ఈ పిల్లి మాటల్లో పడిపోయి అయ్యో పాపం అని "సరే నీ ఇష్టం ఉన్నన్ని రోజులు ఇలా వచ్చి నా తొట్టలో ఉండి ధర్మాలు విని పో" అని చెప్పింది.

ఇక మన పిల్లి సంతోషానికి పట్టపగాలు లేకుండా పోయింది.ఇలా కొన్ని రోజులు రోజూ వచ్చి పోతూ ఉండేది.



PDF created with pdfFactory trial version www.pdffactory.com

అలా నమ్మకం సంపాదించుకున్నాక సమయం చూసి, ప్రతి రాత్రి చెట్టు ఎక్కి కొన్ని కొన్ని పక్షి పిల్లలని ఈ తొఱ్ఱలోకి తీసుకుని వచ్చి చంపి తినేసి, వాటి బొమికలు అవీ ఆ తొఱ్ఱలో వదిలేసి పోయేది.

ఇలా పక్షి పిల్లలన్నీ మాయమైపోతుండగా, పక్షులన్నీ చాలా చోట్ల వెతికి చివరికి మన గద్ద గారి తొఱ్ఱలో ఉన్న బొమికలు అవీ చూసి,ఈ గద్దే మన పిల్లలని తినేసింది అని కోపంతో గద్ద మీద పడి గోళ్ళతో రక్కి చంపి వేసాయి.

## మరి పిల్లలూ ఈ కథలో నీతి ఏమిటి ?

**అతి వినయ విధేయతలు చూపే వాళ్ళని ఎప్పుడూ నమ్మకూడదు. పైకి తియ్యగా మాట్లాడుతూ లోపల విషం చిమ్ముతూ ఉండేవాళ్ళ వాళ్ళని ఎప్పుడూ దగ్గరికి రానియ్యకూడదు అన్న మాట**

Keywords: Telugu Chinna Pillala Kathalu, Pillala Neeti Kadhalu, Telugu lo china pillala kosam neeti kathalu, telugu short stories, Gadda - Pilli, Deergha Karnudu, Jaradgavam katha.

www.maganti.org
Vamsi M Maganti
contact@maganti.org



PDF created with pdfFactory trial version www.pdffactory.com